## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నార్సింగి, అక్టోబర్ 14 ప్రభాతవార్త : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎల్ఐసి సీబీ-1 లియాఫీ అధ్యక్షులు కె.నర్సిహ్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సీబీ-1 కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో భారీ సంఖ్యలో ఏజెంట్లు పాల్గొని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నర్సిహ్మారెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం ఎల్ఐసి కస్టమర్ల పాలసీలపై బోనస్‌లు పెంచాలని, లోన్ వడ్డీ రేట్లు తగ్గించాలని, పాలసీలపై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 5.ఏళ్ల పైబడి ల్యాప్స్ అయిన పాలసీలను కూడా పునరుద్ధరించాలని, అన్ని శాఖలలో పౌరుల చార్టర్ ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఎల్ఐసి ఏజెంట్లకు ఐఆర్‌డిఏఐ ప్రకారం ఏజెంట్ల కమీషన్ పునర్ నిర్మాణం జరుగాలని, గ్రూప్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. 40.రోజుల పాటు దేశ వ్యాప్తంగా లియాఫీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాలో భాగంగా గత నాలుగు రోజులుగా సీబీ-1 వద్ద ఏజెంట్లమంతా కలిసి ఆందోళనలు చేశామని నర్సిహ్మారెడ్డి వివరించారు.



సీబీ-1 ఎల్ఐసి కార్యాలయం ముందు తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలంటూ ధర్నా చేస్తున్న ఏజెంట్లు

ధర్నాలో పాల్గొని విజయవంతం చేసిన ఏజెంట్లందరికి ధన్యావాదులు తెలుపుతున్నామన్నారు. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ ధర్నా కార్యక్రమంలో సీబీ-1 లియాఫీ కార్యదర్శి బి.వెంకటయ్య, కోశాధికారి బి.శ్రీహరిలతో పాటు పెద్ద సంఖ్యలో ఏజెంట్లు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# నగరానికి శబ్దం ముప్పు

## అత్యధిక స్థాయిలో సౌండ్ పొల్యూషన్ • నగరవాసుల ఆరోగ్యంపై దుష్ప్రభావం

హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త : శబ్ధ కాలుష్యంతో నగరంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. శబ్ధ కాలుష్యం మోతమోగుతుంది. దీనివల్ల అనేక రకాలైన సమస్యలు ఏర్పడుతున్నాయంటూ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లో సుమారు 200 ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్‌తో వీటి దగ్గర అధిక సమయం వాహనాలు నిలపాల్సి రావడంతో హారన్ల మోత మోగుతోంది. నగరంలో ఇంటి నుంచి బయటకు వెళ్లలేనిదే రోజు గడవని పరిస్థితి. ఉద్యోగులైతే రోడ్ల మీదే 2-4 గంటల పాటు గడుపుతుంటారు. ఇతరులు సైతం నిత్యం రోడ్ల మీదకు వచ్చి వెళుతూ 2-3గంటలు బయట తిరుగుతుంటారు. వీరందరికీ నగరంలో పెరిగిన శబ్ధ కాలుష్యంతో ముప్పు పొంచి ఉందనే విషయాన్ని పర్యావరణ వేత్తలు, వైద్యులు చెబుతున్నారు. వ్యాపార వాణిజ్య కేంద్రాలతోపాటు నివాస ప్రాంతాల్లోనూ శబ్ధ కాలుష్య నియంత్రణ అమల్లో ఉన్నా.. దానిని ఎవరూ పాటించకపోవడం వల్లే ఈ ముప్పు ముంచుకొస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర పరిధిలో అనేక ప్రాంతాల్లో దీనికి సంబంధించి పరిణామాలను ప్రత్యేక పరికరాల ద్వారా లెక్కించి అన్ని చోట్ల పెరుగుతుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తేల్చింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని రోడ్లపై నిత్యం 50 లక్షల నుంచి 60 లక్షల వాహనాలు తిరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. రావాణా శాఖ నిబంధనల ప్రకారం 15 ఏళ్లు దాటిన రవాణా వాహనాలను అధికారులు నియంత్రించాల్సి ఉంది. కాలం తీరిన వాహనాలను నియంత్రించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. ఆర్టిసికి చెందిన దాదాపు 1000 డొక్కు బస్సులు, వేలాది పాత రవాణా వాహనాలు, కార్లు రోడ్లపై పరుగులు పెడుతున్నాయి. వీటి వల్ల పెద్ద ఎత్తున శబ్ధ కాలుష్యం వెలువడుతుంది. యూత్ ప్రత్యేక గుర్తింపు కోసం అధిక శబ్ధాలు వెలువడే మోడిఫైడ్ హారన్లను వినియోగిస్తుండడంతో శబ్ధ కాలుష్యం పెరుగుతోంది.



**ఎక్కడెక్కడ ఎలా ఉంది..** సున్నిత ప్రాంతాలైన జూపార్కు, గచ్చిబౌలిలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. జూపార్కు దగ్గర నిర్ధేశిత పరిమితుల కంటే పగటిపూట అధిక శబ్ధం నమోదైంది. ఇక్కడ పగటిపూట 50 డిసిబుల్స్ ఉండాలి కానీ 69శాతం ఉంది. రాత్రిపూట 45 డిసిబుల్స్ ఉండాల్సి ఉండగా 68.1 శాతం ఉంది. నివాస ప్రాంతాలైన జూబ్లీహిల్స్, తార్నాకలో మోత మోగుతోంది. అబిడ్స్‌లో నిర్ధేశిత పరిమితుల కంటే అధికంగా నమోదైంది. కంటికి కనిపించని ముప్పు ముందు కొస్తుంది. గాలి పీల్చగానే నేరుగా ఊపిరితిత్తుల్లోకి చేరి అక్కడే స్థిరపడి అనారోగ్య సమస్యలకు కారణమయ్యే అతి సూక్ష్మ ధూళి కణాలు నగరాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వీటి తీవ్రత కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడయ్యింది. వాహనాలు, రోడ్లు, చెత్తను కాల్చడం, నిర్మాణ పనులు తదితర కార్యకలాపాల వల్ల గాల్లోకి నిత్యం నైట్రోజన్ ఆక్సైడ్‌లు, కార్బన్‌మోనాక్సైడ్ తదితర 40 రకాల కాలుష్య ఉద్గారాలు విడుదలవుతున్నాయి. మన తల వెంట్రుక మందం 50 మైక్రోగ్రాములు ఉంటే, అదే పీఎం 2.5 విషయానికొస్తే అందులో 20 రెట్లు తక్కువగా ఉంటుంది. అత్యంత ప్రమాదకరమైనది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్ధేశిత పరిమితుల ప్రకారం ఘనపు మీటర్ గాలిలో దీని తీవ్రత 40 మైక్రోగ్రాములు మించరాదు. నగరంలో పలు ప్రాంతాల్లోని పీసీబీ కాలుష్య నమోదు కేంద్రాల్లో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు పీఎం 2.5 తీవ్రత ఎలా ఉందంటూ లెక్క తీయగా చాలాచోట్ల నిర్ధేశిత మార్కు కంటే అధికంగా నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అత్యధికంగా సనత్‌నగర్‌లో 77 ఎంజీలు నమోదైనట్లు గుర్తించారు. జూపార్కు దగ్గర 72 ఎంజీలు, హెచ్‌సీయూ, జీడిమెట్లలో 51 ఎంజీలు, ఫ్యారడైజ్‌లో 39 ఎంజీలుగా ఉంది.

**శబ్ధ కాలుష్యానికి కారణాలు..**

• ఈ వాతావరణంలో ఎక్కువ సేపు ఉంటే బిపి పెరగడం, వినికిడి లోపం, మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు • సరుకుల్ని మోసుకొచ్చే భారీ వాహనాలు, ట్రావెల్స్, బస్సుల రాకపోకలు రాత్రిపూటే ఎక్కువగా ఉంటాయి. వీటి హారన్‌ల మోతతోనే శబ్ధ కాలుష్యం ఎక్కువగా నమోదవుతున్న ట్లు పీసీబీ శాస్త్రవేత్తలు పేర్కొం టున్నారు • నగరంలో శబ్ద కాలు ష్యానికి రవాణ వాహ నాలు, పరిశ్రమలు, నిర్మాణరంగ కార్యకలాపాలు, లౌడ్ స్పీకర్లు, డీజే హోరు తదితర అంశాలు ప్రధాన కారణాలు • భారీ ట్రక్కులు, వాహనాల డ్రైవర్లు నిరంతరాయంగా హారన్ల మోత మెగిస్తుండడం • గ్రేటర్‌లో నిర్మాణ రంగం శరవేగంగా విస్తరిస్తుండడంతో బోరుబావుల తవ్వకం, లోడర్లు, డంపర్లు లాంటి కాంక్రీట్ మిక్సింగ్ యంత్రాల వినియోగం పెరిగింది. వీటి నుంచి అధిక శబ్ధాలు వెలువడుతున్నాయి.

**నివారణ చర్యలు..**

• ప్రధానంగా ఆసుపత్రులు, పాఠశాలల గోడలను అధిక శబ్ధాలను నిరోధించే జిప్సం బోర్డులు, ఫైబర్ గ్లాస్ ఇన్సులేషన్స్‌తో కప్పి వేస్తే ధ్వని లోపలికి చేరకుండా ఉంటుంది • అధిక శబ్ధాలు వెలువడే ప్రాంతాల్లోని భవనాలకు విధిగా శబ్ద గ్రాహకాలు ఏర్పాటు చేయాలి • ప్రతి ఆస్పత్రి, పాఠశాల ఆవరణలో గ్రీన్ బెల్ట్‌ను అధికంగా ఏర్పాటు చేయాలి. అధిక శబ్ధాలను గ్రహించేందుకు హరిత వాతావరణం దోహదం చేస్తుందని గుర్తించాలి. గ్రీన్ బిల్డింగ్‌ల నిర్మాణాలను ప్రోత్సహించాలి • ఏ వ్యక్తి అయినా 8 గంటల పాటు 85 డెసిబెల్స్‌కు మించిన శబ్ధం వినకుండా జాగ్రత్తలు పాటించాలి • అత్యధిక శబ్దాలు వినిపించే ప్రాంతాల్లో ఇయరింగ్ ప్లగ్‌లు వాడాలి • ట్రాఫిక్ రద్దీలో బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్‌లు, చెవుల్లో దూది పెట్టుకోవాలి.

## వైకుంఠవాసుడి వైభోగం



వెంకటేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న పురోహితులు

ఎన్టీఆర్ స్టేడియంలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీవారి నమూనా ఆలయంలో స్వామికి పలు రకాల సేవలు చేయగా.. భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు.




# కంకర తేలి.. మట్టి పేరుకుపోయి

### ఇవేం రోడ్లు!
### ప్రధాన రహదారులపైనా భారీ గుంతలు
### అంతర్గత రోడ్లు మరీ అధ్వాన్నం
### మరమ్మతుల పేరుతో రూ.కోట్లలో వ్యయం
### అయినా మారని దుస్థితి

హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త : భారీ వర్షాలకు మహానగర రహదారులు ఎప్పటిలాగే ఛిద్రమయ్యాయి. నగరం బురదమయంగా మారి విశ్వనగరంగా తీర్చిదిద్దే హైదరాబాద్‌లోనే ఉన్నామా? అన్న అనుమానం కలగిస్తోంది. ఐదు నెలల క్రితం నిర్మించిన రహదారులపై కూడా పలు ప్రాంతాల్లో గుంతలు పడి, కంకర తేలాయి. జిహెచ్‌ఎంసి పరిధిలో మొత్తం విస్తీర్ణం 9,103 కి.మీ. వీటి నిర్వహణ కోసం ఏజెన్సీలకు అప్పగించిన విస్తీర్ణం 813 కి.మీ. వీటి నిర్వహణ వ్యయం రూ.1500 కోట్లు.ఇక బల్దియా పరిధిలోని రోడ్లు సుమారు 8వేల కి.మీ. నిర్వహణ వ్యయం రూ.500 కోట్లు. గ్రేటర్‌లో వందల కోట్లు ఖర్చు పెట్టినా పరిస్థితిలో మార్పు కాలేదు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలా రోడ్లు గుంతల మయంగా మారడంతో పాటు వరద నీటితో కొట్టుకు వచ్చిన మట్టి మేట వేసింది. ఒక వైపు గుంతలు, మరో వైపు మట్టి, కంకర ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గమ్యం చేరేందుకు రోడ్డెక్కిన వాహనదారులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోన్న ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, లింగంపల్లి,కూకట్‌పల్లి ప్రాంతాల్లో రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. ఔటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ మార్గంలో వెళ్లే ప్రజలు అవస్థలు పడుతున్నారు.గోల్నాక నుండి అంబర్‌పేట చే నంబర్ మీదుగా ఇరానీ హోటల్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. ఇక్కడ ఎలివేటెడ్ బ్రిడ్జి పనులు జరుగుతున్నా ఇక్కడి రోడ్ల పరిస్థితిని పట్టించుకోవడం లేదు. దిల్‌సుఖ్‌నగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట, చాంద్రాయణగుట్టల మీదుగా శంషాబాద్‌కు వెళ్లే వారికీ అదే దురవస్థ, చేరుకోవాల్సిన గమ్యస్థానానికి వెళ్లేందుకు పాడైన రహదారుల వల్ల సమయ బారం పడుతోంది. చంద్రాయణగుట్ట బ్రిడ్జి, నారాయణగూడ బ్రిడ్జిల వద్ద రహదారి గుంతలమయంగా మారింది. ఎలివేటెడ్ కారిడార్ పనులు జరుగుతున్న ఉప్పల్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ మీదుగా వరంగల్ జాతీయ రహదారి పూర్తిగా రోడ్డు పాడైపోయింది. ఇక నల్లచెరువు రోడ్డు పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. నాణ్యతారహిత పనుల వల్లే ఈ పరిస్థితి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.జిహెచ్‌ఎంసి అధికార లెక్కల ప్రకారం రహదారుల నిర్మాణం, నిర్వహణ(వంతెనలు, అండర్‌పాస్‌లు కాకుండా)కు కోట్లు కుమ్మరిస్తున్నా మహానగరంలో రహదారుల పరిస్థితి మెరుగుపడడంలేదు. లాక్‌డౌన్ సమయంలో రూ.250 కోట్ల వ్యయంతో నిర్మించిన అద్దంలా మెరిసిన రోడ్లు ఇటీవల కురిసిన వర్షాల దెబ్బకు వెలవెలబోతున్నాయి. ప్రైవేటుకు అప్పగించిన రోడ్ల నిర్వహణలోనూ నాణ్యత కొరవడింది.

ఇక శివారు ప్రాంత ఫిర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లలో కంకరతేలి మోకాల్లోతున గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని వారాసిగూడ, సీతాఫల్‌మండి, చిలకలగూడ, రాంనగర్, రాజేంద్రనగర్, అలీనగర్, అంబర్‌పేట, రాజేంద్రనగర్‌లలో ఏర్పడిన గుంతలను పూర్చడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీంతో ఆయా ప్రాంతాలత్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. నగర శివారు ప్రాంతాలు నిజాంపేట, దుండిగల్, మణికొండ మున్సిపాలిటీల ప్రాంత రహదారుల్లో పరిస్థితి మరీ ఆధ్వాన్నంగా మారింది. తాగునీటి, డ్రైనేజీ పైపులైన్ల కోసం తవ్విన రోడ్లను పునరుద్ధరించలేదు. వర్షాలు వస్తున్నాయంటే నీరు నిలిచి రోడ్లు పాడవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇందులో కొంత వాస్తవం ఉన్నా..శాస్త్రీయ విధానంలో రోడు నిర్మించక పోవడమే వరద నీరు నిలిచేందుకు ప్రధాన కారణమని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రమాణాల ప్రకారం రోడ్డు మధ్యలో ఎత్తుగా ఉండి, పక్కలకు ఏటవాలుగా ఉండాలి. కానీ కార్పెటింగ్, రీ కార్పెటింగ్ ప్యాచ్ వర్క్‌ల పేరిట ఇష్టానికి బీటీ మిక్సింగ్ వేయడంతో చాలా ప్రాంతాల్లో ఎగుడు దిగుడుగా రమదారులు కనిపిస్తాయి. దీంతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు ఉన్న వాటిలోకి వర్షపు నీరు వెళ్లే పరిస్థితి చాలా ప్రాంతాల్లో లేదు. రోడ్ ప్రొఫైల్ సరిగా లేకపోవడమూ రోడ్డు పాడవడానికి కారణమన్నది నిపుణుల అభిప్రాయం.



**విద్యుత్ తీగలను అల్లుకున్న చెట్ల తీగలు**

నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనేక చోట్ల విద్యుత్ తీగలకు.. చెట్ల తీగలు అల్లుకుంటున్నాయి. నిలోఫర్ ఆస్పత్రి సమీపంలో కనిపించిన దృశ్యాలివి. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## గర్భిణులకు రోజు రెండు గుడ్లు ఇచ్చేందుకు కృషి: మంత్రి సత్యవతి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి ద్వారా ప్రస్తుతం రోజుకు ఒక గుడ్డు పంపిణీ చేస్తున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి రెండు గుడ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రావ్ భవనంలో నిర్వహించిన వరల్డ్ ఎగ్ డే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, రక్తహీనత ఉండదన్నారు.రోజు గుడ్లు తినడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, వయసుతో సంబంధం లేకుండా గుడ్లు తినవచ్చున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న గుడ్డును తినడం ప్రతిరోజు అలవాటు చేసుకోవాలన్నారు.పాఠశాల విద్యార్థులకు నెలకు 16 గుడ్లు అందజేస్తున్నామని 30 గుడ్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యవతిరాథోడ్

## త్రాచు పామును బంధించిన ఐపీఎస్ అధికారి

హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త : ఒక రిటైర్డు ఐఏఎస్ అధికారి ఇంటిలో చొరబడిన ఆరు అడుగుల పోడవైన త్రాచు పామును మరో ఐపీఎస్ అధికారి ఆ పామును బంధించిన సంఘటన నగరంలోని ప్రశాసన్‌నగర్‌లో జరిగింది. వివరాలకొస్తే.. ప్రశాసన్‌నగర్‌లోని 199 ఫ్లాట్ ఇంట్లో రిటైర్డు ఐఏఎస్ అధికారి కృష్ణయ్య నివాసం ఉంటున్నాడు. ఆయన ఇంట్లోకి శుక్రవారం మధ్యాహ్నాం సుమారు ఆరు అడుగుల పొడవు ఉన్న విషపూ రితమైన త్రాచు పాము ప్రవేశించింది. దీంతో అదే కాలనీలో నివాసం ఉంటే జైళ్ల శాఖ రిటైర్డు డిజీ రాజీవ్ త్రివేదికి సమా చారం అందించారు. రాజీవ్ త్రివేది తన పొరుగునే ఉన్న కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఆ పామును నేర్పుతో పట్టుకొని ఒక సంచిలో బంధించాడు. త్రాచు పాము ఉన్న సంచిని అటవీ అధికారులకు అప్పగించి దానిని సురక్షితంగా అడవిలో వదిలి వేయాలని రాజీవ్ త్రివేది కోరారు.



పామును బంధించిన రిటైర్డ్ డిజి రాజీవ్ త్రివేది

## చైన్ స్నాచర్‌ను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: పట్టపగలు ప్రధాన చౌరస్తాలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఒడిశాకు చెందిన ఓ మహిళ మెడలో నుంచి చైన్ స్నా చింగ్ చేసిపారిపోతున్న ఓ నిందితున్ని ట్రాఫిక్ పోలీసులు రెడ్‌హ్యాండె డ్‌గా పట్టుకొని నిందితున్ని గోపాలపురం పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పె క్టర్ సా ఈశ్వర్ గౌడ్ తెలిపి వివిరాల ప్రకారం ఒడిశా రాయ్‌గడ్ ప్రాంతానికి చెందిన రమ్య అనే మహిళా బ్యాంక్ నగరానికి వచ్చింది. శుక్రవారం ఉద యం 11 గంటల సమయంలో అమీర్‌పేట్‌కు వెళ్లేందుకు సంగీత్ చౌరస్తాలోని పెట్రోల్ బంక్ వద్ద నిలుచుంది. అదే సమయంలో సిద్ధిపేట్ జిల్లా నాగపురి ప్రాంతానికి చెందిన బాబి (31) గమనించి రమ్య మెడలో ఉన్న 6 తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళాడు. అదే సమయంలో ఆ బాధితురాలు అరుపులు కేకలు వేయడంతో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ నిందితున్ని పట్టుకొని గోపాలపురం పోలీసులకు అప్పగించారు.



చైన్ స్నాచింగ్ చేసిన నిందితుడు బాబి

## గ్రూప్ -1 పరీక్షకు ప్రత్యేక బస్సులు

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష జరగనున్న నేపథ్యంలో నగరంలోని వివిధ రూట్లలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసి సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. శుక్రవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్.వెంకన్న మాట్లాడుతూ సికింద్రాబాద్ రీజినల్ పరిధిలో గ్రూప్ -1 పరీక్ష రాసే అభ్యర్థుల కోసం 45 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మియాపూర్, గండి మైసమ్మ, సికింద్రాబాద్,ఘట్‌కేశర్, ఇసిఐయల్, మేడ్చల్, బహదూర్ పల్లి ప్రాంతాల్లోని వివిధ పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హాస్పిటల్ రెండవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య

దుండిగల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త : వైద్యశాల భవనం రెండవ అంతస్థు నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం, రావకోల్ గ్రామానికి చెందిన దాసరి మల్లయ్య (58) శివమ్మ దంపతులు. మల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు ఈనెల 10న దుండిగల్ పరిధిలోని మర్రి అరుంధతి వైద్యశాలలో చేర్పించారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం 8గంల సమయంలో మల్లయ్య వైద్యశాల రెండవ అంతస్థు నుండి దూకడంతో గమనించి సిబ్బంది అత్యవసర చికిత్స విభాగానికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుని బార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



మృతిచెందిన మల్లయ్య

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త: జిల్లాలో ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు శాంతియుతంగా, పాదర్శకంగా నిర్వహించాలని, అందుకు ఆయా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్‌వన్ పరీక్షల ఏర్పాట్లు, చీఫ్ సూపర్డెంట్లు, లైజన్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులకు పరీక్ష నిర్వహాపై పునఃశ్చరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనలను తూడా తప్పకుండా అమలు చేయాన్నారు. గైడ్లెన్స్ అతిక్రమించరాదన్నారు. జిల్లాలో 26 కేంద్రాలలో 8654 మంది అభ్యర్థులు పరీక్షలకుహాజరు కానుండగా, 26 మంది చీఫ్ సూపర్టెంట్‌లను నియమించామని తెలిపారు. 6 రూట్లు ఏర్పాటు చేసి 6 మందిని లైయిజన్ అధికారులను నియమించామని అలాగే 26 మందిని సహాయ లైజన్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. గ్రూప్‌వన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల నుండి మొదటిసారిగా బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందని, 60 మంది అభ్యర్థులకు ఒకటి చొప్పున బయోమెట్రిక్ డివైస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ క్యాప్చర్ కానట్లయితే వారి వేలిముద్ర పేపర్‌పై తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి రాగానే అభ్యర్థులకు కనపడే విధంగా హాల్ టికెట్ నెంబర్ వారిగా కేటాయించిన రూమ్ నెంబర్లకు సంబంధించి డిస్ప్లేబోర్డును పెట్టాలన్నారు. ఎక్కడేక్కడ సెంటర్లు ఉన్నవన్న వివరాలు అభ్యర్థులకు తెలిసేలా ప్రధాన కూడళ్ల వద్ద చార్టులను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి


లాలుప్రసాద్‌యాదవ్‌ను సత్కరిస్తున్న టి.వేణుగోపాల్‌యాదవ్

సైఫాబాద్, అక్టోబరు 14 (ప్రభాతవార్త): దేశంలో కులగణన జరగాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, విద్య, ఆరోగ్యానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, నల్లధనం వెనక్కి తీసుకురావాలని, రైతులకు సంబంధించి పలు తీర్మానాలను రాష్ట్రీయ జనతదళ్ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు న్యూఢిల్లీలో రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయని, ఈ సమావేశాలు పార్టీ జాతీయ అధ్యక్షుడు లాలూప్రసాద్‌యాదవ్ అధ్యక్షతన జరిగాయని జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వేణుగోపాల్‌యాదవ్ శుక్రవారం నాడిక్కడ ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. దేశంలో రోజురోజుకు ఆర్థిక పరిస్థితి కుంటుపడుతున్నదని యువతకు ఉద్యోగాలు రావడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, ఉభయ తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన ప్రాజెక్టులకు నిధులు రావడం లేదని జాతీయ కార్యవర్గ సమావేశం విమర్శించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లాలుప్రసాద్ యాదవ్‌ను జాతీయ కార్యవర్గ సమావేశం తిరిగి జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ఆధ్వర్యం జరిగాయన్నారు.

# టీఆర్ఎస్ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించండి


స్థానికులతో సమావేశమైన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

జీడిమెట్ల, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం కొయిల గూడెం గ్రామంలోని నాలుగవ వార్డులో స్థానిక నాయకులు, మహిళలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి టీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని స్థానికులను అభ్యర్థించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ రఫీ, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు తీసుకుంటూ ప్రయాణం చేయాలి : బిజెపి నేత గజ్జల యోగానంద్


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆదర్శ్‌నగర్ షంషీగూడకు చెందిన బిజెపి కార్యకర్త జి.శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ శుక్రవారం పరామర్శించారు. యాక్సిడెంట్‌లో తన కాలు విరిగిన విషయం తెలుసుకున్న యోగానంద్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అంతేకాంకుడా రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా : రామక్రిష్ణ

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. శుక్రవారం 5వ వార్డు వాసవి నగర్‌లో నిర్వహించి బస్తీ బాటలో పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాసవి నగర్‌లో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యలను దశాల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నగర్ కాలనీ ప్రతినిధులు రాధా కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగు పనుల పరిష్కారం


పండిత్ నెహ్రూనగర్‌లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం పండిత్ నెహ్రూనగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనుల కోసం రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఈసమస్య పెండింగ్‌లో ఉందని తొందరలోనే శాశ్వత పరిష్కా రంగా పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఇ.రంజిత్, వాటర్ వర్క్స్ ఏఇ విలియం ప్రకాష్, సూపర్‌వైజర్ మూర్తి, పండింత్ నెహ్రూ నగర్ అధ్యక్షులు చాంద్ సాబ్, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తేమద్వారా నీటిని తయారుచేసే ప్రక్రియ

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : పాయింట్ టూ యూనిట్ విద్యుత్ ఖర్చుతో లీటర్ నీటిని తయారుచేసి దానిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు మేగాదూత్ ఎయిర్‌వాటర్ జనరేటర్(మైత్రీ అక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్) నిర్వాహకులు ఎం.రామకృష్ణ తెలియజేశారు. వెంగళరావునగర్‌లోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలిలోని తేమద్వారా నీటిని తయారుచేసే ప్రక్రియ గత నాలుగేళ్ళ క్రితమే మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. కోవిడ్ అనంతరం దీని అవసరం పెరిగిందన్నారు. గాలిలో 25శాతం లేదా అంతకంటే ఎక్కువ తేమ ఉంటే నీటిని తయారుచేయడానికి అనుకూలంగా ఉంటుందని గాలిలో 60డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నా కూడా నీరు తయారుచేసుకోవచ్చు అన్నారు. 12గంటల్లో 20లీటర్ల నీటిని ఈ యంత్రం ద్వారా తయారు చేయవచ్చని పేర్కొన్నారు. కేవలం విద్యుత్ మాత్రమే కాకుండా ఇన్వర్టర్, విండ్, సోలార్ సిస్టమ్స్ ద్వారా కూడా నీరు తయారవుతుందన్నారు. అతితక్కువ ఖర్చుతో మధ్యతరగతి ప్రజలకు సైతం ఈ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

# దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి

## మంత్రి తలసాని


మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అభినందిస్తున్న టీ.ఎం.పి.ఎస్. నేతలు వెంకటేశ్ మాదిగ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: దళితుల అభ్యున్నతికి ముఖ్య మంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శు క్రవారం టీ.ఎం.పి.ఎస్.ప్రతినిధులు మంత్రి తలసానిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీ.ఎం.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు గారె వెంకటేశ్ మాది మాట్లాడుతూ చందాల పేరుతో దందాలు చేస్తూ మాదిగ జాతి ప్రతిష్టను దిగజారిస్తున్నా మాదిగలు తమ విధానాన్ని మార్చుకోవాలన్నారు. తెలంగాణలోని దళితులు అన్ని రంగాలో ్ల అభివృద్ధి చెందేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంతో వేలాది మంది దళితులు ప్రయోజనం పొందారన్నారు. దళితులు అభివృద్ధి చెందేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో మాదిగ జాతి సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎం.పి.ఎస్.రాష్ట్ర నాయకులు మనోహార్, రోహిణి, విజయ లక్ష్మి, ఎర్ర రామ్‌చందర్, నర్సింగ్ రావ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

నిజాంపేట్, అక్టోబర్14 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఈశ్వర్ విల్లాస్, వర్టెక్స్‌లేక్ వ్యూ, శ్రీనివాస్ అపార్ట్‌మెంట్‌లలో శుక్రవారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు రోడ్లు, డ్రైనేజీ, వరదనీరు, విద్యుత్ దీపాలు, మంచి నీటి సౌకర్యం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని డిప్యూటీ మేయర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన ధన్‌రాజ్‌యాదవ్ ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కోర్టు అనుమతితో చదును : వరప్రసాద్

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: మహేంద్రహిల్స్ సర్వే నెం 74బై10లో ఉన్న 9.20 ఎకరాల స్థలం ప్రైవేయిట్ వ్యక్తులకు చెందిందని స్థల యజమానులు వి.వరప్రసాదరాజు, డి.జగన్‌మోహన్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మారేడ్‌పల్లిలోని శాంతిని కేతన్, సేవా మండలి సొసైటీల ఆధీనంలో 9 ఎకరాలలో 1600 చదరపు గజాల స్థలంలో కోర్టు అనుమతితో చదును చేస్తుండగా బొట్టుప్రభాకర్ అనే వ్యక్తి తమ అభివృద్ధి పనులకు ఆటంకపర్చాడని వారు తెలిపారు. ఓస్ నెం 190 బై 2012, ఓఎస్ 503బై, 2014 కేసుల్లో బొట్టు ప్రభాకర్ రెండు కేసుల్లో డిస్మిస్ అయ్యాడని తెలిపారు. తమ స్థలంలో తాము చేసుకునే అభివృద్ధి పనుల్లో పోలీసుల అండతో ఆటంకపర్చడం సరైంది కాదన్నారు.

# మునుగోడు ఎన్నికల ప్రచారానికి ముషీరాబాద్ బిజెపి నేతలు

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో బిజెపి కార్యకర్తలు, నాయకులు మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారానికి బిజెపి నగర నాయకుడు, చౌటుప్పల్ మున్సిపల్ వార్డు-10 ఇంచార్జ్ ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం తరలివెళ్లారు. ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. బిజెపి నాయకులు, కార్వాన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అశోక్, ఆయూష్, బిజెవైఎం నేతలు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే విజయం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త: నిరవధిక సమ్మెకు సహకరించిన తహసీల్దార్‌కు మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు గడ్డం మైపాల్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో మండల వీఆర్‌ఏలతో కలిసి తహసీల్ధార్‌కు శాలువా కప్పి సత్కరించారు. వీఆర్‌ఏలు నిరవదిక సమ్మె చేపట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చుకుందని, ఇది అందరి విజయమని మైపాల్ అన్నారు.కార్యక్రమంలో దేవరాజ్, జీవన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సినీనటుడు సాయికుమార్ దంపతులకు స్వర్ణకంకణం విశిష్టదంపతులు అవార్డు ప్రదానం

రవీంద్రభారతి, అక్టోబరు 14 ప్రభాతవార్త : ప్రముఖ సినీనటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ సురేఖ దంపతులకు ఈరోజు 15 రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించి పద్మ మోహన స్వర్ణకంకణం విశిష్ట దంపతులు-2022 అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంలోనే మానస్ (బిగ్‌బాస్ టాప్ 5 ఫైనలిస్ట్), సునయన (ఫ్రస్టేటెడ్ ఉమెన్ ఫేమ్), వి.సాయిచంద్ (ఫోక్ సింగర్), సీనియర్ పాత్రికేయుడు ఖాజా అఫ్రిది (సామాజిక సేవ), కాసర్ల శ్యామ్ (సినీగేయ రచయిత), అభిమానిక యాదవ్ (మోడల్)లను ఘనంగా సత్కరించి పద్మ మోహన ఐకాన్, పద్మమోహన ఎక్సలెన్స్ అవార్డులను అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, సినీనటులు, నిర్మాతలు ఎం.మురళీమోహన్, తనికెళ్ల భరణి హాజరై అవార్డులను అందించనున్నారు.

# రౌడీ షీటర్ హత్య కేసులో ఆరుగురు అరెస్ట్


జోన్ డిసిపి సాయి చైతన్య కేసుకు సబంధించిన వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

చార్మినార్, అక్టోబరు 14 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఈ నెల 4వ తేదీన ఓ రౌడీషీటర్‌ను హత్య చేసిన సంఘటనలో భవానీనగర్ పోలీసులు శు క్రవారం ఆరుగురు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును సంబధించిన వివరాలను దక్షణ మండలం డిసిపి పి.సాయి చైతన్య శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.పాతబస్తీ ఇమామ్ బాడి ప్రాంతానికి చెందిన సయ్యద్ బక్త్ వార్ ఆగా ఖురేషీ (25) నవాజ్ అలీ హత్య కేసులో నింధితుడు.పాత కక్షలు కారణంగా ఈ నెల నాల్గవ తేదీరాత్రి 12 గంటల సమయంలో సయ్యద్ బక్త్ వార్ ఆగా ఖురేషీని ఉప్పుగూడకు చెందిన రౌడీషీటర్ ఆనంద్ అగర్వాల్,బండ్లగూడకు చెందిన మహ్మద్ అబ్దుల్ అన్సారీ,షహీన్‌నగర్‌కు చెందిన మీర్జా ఫయాజ్ అలీ బేగ్, మొయిన్‌బాగ్‌కు చెందిన సయ్యద్ యూసుఫ్, మొయిన్‌బాగ్‌కు చెందిన రౌడీషీటర్ అజహర్, చంచల్‌గూడకు చెందిన మహ్మద్ సోహెబ్‌తో పాటు ఇమామ్‌బాడకు చెందిన అబ్దుల్ గన్నీలు కలిసి కత్తులతో పొడిచి హత్య చేశారు.ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఆరుగురు నింధితులను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.నింధితులు వద్ద నుంచి కత్తులు స్వాధీనం చేసుకున్నారు.కాగా అబ్దుల్ గన్నీ పరారీలో ఉన్నాడు.ఈ కేసును భవానీ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 35లక్షల మంది వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో 35లక్షల మంది వడ్డెర జనాభాకు విద్య, ఉద్యోగం, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడ్డ ఈ వర్గాలను ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగస్వాములను చేయాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు కోరారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రులు కెటిఆర్, టి.హారీశ్‌రావులతో జరిగిన సమావేశ వివరాలను వెల్లడించారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వడ్డెర కులం అని మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలను ఏ విధంగా న్యాయంచేస్తుందో వడ్డెర కులాన్ని కూడా అదే విధంగా న్యాయం చేస్తారని తాము భావిస్తున్నామని వివరించారు. కేవలం మునుగోడు ఉప ఎన్నిక కోసమే కాకుండా రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కూడా వడ్డెరలంతా టిఆర్ఎస్ ప్రభుత్వానికి కెసిఆర్ అండగా నిలవాలని అన్నారు. మంత్రులతో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర వైస్‌చైర్మన్ ఒంటిపులలి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవళ్ళ వీరన్న, రాష్ట్ర పల్లపు నారాయణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివరాత్రి ఉమ, జెరిపటి సత్యనారాయణ రాజు, కుంచపు రాంబాబు, ఉమ్మడి నల్లగొండ, నల్లగొండ, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు బోదాస్ వెంకటేశ్, వరికుప్పల ముత్యాలు, ఇరగదిండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దళితజాతి సిఎం కెసిఆర్‌కు అండగా నిలవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో దళితుల స్థితిగతులను అధ్యయనం చేసి, దళితజాతి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు 'దళితబంధు' పథకాన్ని ప్రవేశపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి దళితజాతి అండగా నిలుస్తుందని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ అన్నారు. దళితుల అభ్యున్నతికి 'దళితబంధు' ప్రవేశపెట్టిన నేపథ్యంలో మనుగోడు ఉప ఎన్నికల్లోన్ల టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి తమ సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమితి కార్యవర్గసమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్నా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే అంశాన్ని ఏ పార్టీగానీ, ఏ సిఎం గానీ ఆలోచన చేయలేదని, కేవలం సిఎం కెసిఆర్ నాయకత్వంలో 'దళితబంధు' పథకం ద్వారా ఒక్కోకుటుంబానికి రూ.10లక్షలు పూర్తి సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. చందాల పేరుతో దందాలు చేస్తూ, మాదిగజాతి ప్రతిష్టను దిగజారుస్తున్న నేతలంతా పద్ధతి మార్చుకుని మాదిగజాతి గౌరవం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ సరిగమ్ముల మనోహర్, మహిళా కోఆర్డినేటర్ రోషిని విజయలక్ష్మి, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎర్ర రాంచందర్, మీడియా కన్వీనర్ మాదిరే నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మలగూడెం మాచగిరి, తలరి నారాయణ, కొల్లాపూరి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శులు నిజామాబాద్ కృష్ణ, ఐత సాంబయ్య, సధిరపు సాయిలు, ఎర్రోళ్ళ వెంకటేష్, ఎర్రోళ్ళ తులసీరామ్, మహిళా నాయకురాలు మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరిస్తున్నాము : మేయర్


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని గాయత్రీ నగర్ కాలనీలో నీటి సమస్యలను తెలుసుకుంటున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 14 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో నీటి ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జల మండలి జీఎంతో కలిసి కార్పోరేషన్ పరిధిలోని గాయత్రీ నగర్ తదితర ప్రాంతాలలో మేయర్ పర్యటించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ వాటర్ పైప్‌లైన్‌ల సామర్థ్యంను పెంచి, మరింత ప్రెషర్‌తో నీటి సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన చోట పాత వాటిని తొలగించి కొత్తగా పైప్‌లైన్‌లు వేయాలని అభిప్రాయపడ్డారు. ఇంకా కొన్ని కాలనీల్లో కొత్తగా పైప్‌లు వేయించేందుకు జల మండలి అధికారులతో కలిసి పర్యటిస్తున్నామన్నారు. పిలిస్తే పలికే నాయకుడు మన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అని, ఆయన ఆదేశాల మేరకే మేము ఇప్పుడు నీటి ఇబ్బందులు తెలుసుకునేందుకు కాలనీల్లో పర్యటించామన్నారు. నిత్యం ప్రజల ఇబ్బందులను దూరం చేస్తుండడం వల్లనే రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు వరుసగా మూడుసార్లు గెలిపించుకున్నారని తెలిపారు. వచ్చే సారి కూడా ప్రకాశ్‌గౌడ్ గెలుపును అడ్డుకునే వారు లేరని, మరింత భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని మహేందర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# లఘుచిత్ర దర్శక నిర్మాతలను ప్రోత్సహించాలి : డా. మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి, అక్టోబరు 14 ప్రభాతవార్త : రవీంద్రభారతి 2వ అంతస్తులోని ప్రివ్యూ థియేటర్‌లో కళారాజ్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మించిన తెలుగు షార్ట్‌ఫిల్మ్ 5వ సీజన్ వాల్‌పోస్టర్‌ను తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ కళారాజ్ సంస్థ సభ్యులు ఇందారపు శ్రీనివాసరావు, మాచవరం ప్రవీణ్‌కుమార్, కుంతలేశ్వర్‌రావులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ లఘుచిత్ర దర్శక నిర్మాతలను, ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కళారాజ్ మీడియా షార్ట్‌ఫిల్మ్ డొమైన్‌లో ఫిల్మ్‌మేకర్లను ప్రోత్సహించడం శ్లాఘనీయమని కొనియాడారు. ఈ సీజన్‌ను అద్భుతరీతిలో నిర్వహించేందుకు పెద్దయెత్తున సన్నాహాలు చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, వివిధ శాఖల అధికారులు, టాలీవుడ్‌లోని ప్రముఖ దర్శక నిర్మాతలు, లఘుచిత్ర నిర్మాతలు పాల్గొంటారని, సినీరంగ ఔత్సాహికులు, వాలంటీర్లు, ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, అక్టోబర్14 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా ఆందోల్‌కు చెందిన న్యాగరి మొగులయ్య(55) నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ అంగడిపేటలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబసభ్యులతో జీవనం సాగిస్తున్నాడు. గురువారం సుచిత్ర రెనోవా ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పై రోడ్డు దాటుతుండగా కొంపల్లి నుంచి వేగంగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా పోగుల రాజు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: బిజెపి నూతన మండల అధ్యక్షునిగా పోగుల రాజు ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ పార్టీ కోర్ కమిటీ సభ్యులు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతకు ముందుండి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ తనపై నమ్మకం ఉంచినందున పార్టీ కోసం ఆహర్నిషలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు దత్తు ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు మంగళి యాదగరి, చిన్నశంకరంపేట మండల ప్రధాన కార్యదర్శిలు నరెందర్‌రెడ్డి, దశరథం తదితరులు పాల్గోన్నారు.

# పాతబస్తీలో ఐదున్నర కిలోల గంజాయి పట్టివేత

చార్మినార్, అక్టోబరు 14 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ డబీర్‌పుర ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా దక్షిణ మండలం టాస్క్‌ఫోర్సు పోలీసులు అ దుపులోకీ తీసుకున్నారు.ముగ్గురు వ్యక్తుల నుంచి ఐదున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం....మౌలాలీ ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు శు క్రవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో డబీర్‌పుర దర్వాజ మీదుగా నడుచుకుంటూ వెళుతున్నారు.అనుమానం వచ్చిన టాస్క్‌ఫోర్సు పోలీసులు ముగ్గురు వ్యక్తు లను తనిఖీ చేయగా వారి వద్ద ఐదున్నర కిలోల గంజాయి లభించింది.గంజాయిని కవర్లలో పెట్టి అమ్మటానికి తీసుకెళు తున్నట్టు సమాచారం.కాగా టాస్క్‌ఫోర్సు పోలీసులు ముగ్గురు వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం డబీర్‌పుర పోలీసులకు అప్పగించారు.ఈ కేసును డబీర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వందమాటలను ఒక్క చిత్రంతో చెప్పొచ్చు

పటాన్‌చెరువు, అక్టోబరు 14, ప్రభాతవార్త: వంద మాటలను ఒక్క చిత్రం ద్వార అర్థమయ్యేలా చెప్పవచ్చని, ఇంటి ఆకృతిని రంగుల సచిత్రంగా రూపొందిస్తే సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతాయని వాటర్ కలర్ ఔత్సాహికులు శ్యామ్ కర్రి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆకృతులను వాటర్ కలర్ ద్వార ప్రదర్శించడంపై శుక్రవారం వర్క్‌షాప్‌ను నిర్వహించగా శ్యామ్ కర్రి ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు.


VAARTHA CLASSIFIEDS

LOSS OF PASSPORT

★ I, BODDU SAI KRUPA MANOJ S/o B.YADAGIRI R/o Flat No.604, Archana Apts, RBI Colony, Golconda X Roads, Musheerabad, Hyderabad. I Lost my Original Passport No.L4714163 on 22.07.2022. If found Plz Cont: 7207872041.
(Ro.No.6144123)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
పటాన్‌చెరు మరియు రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్

సంక్షిప్త టెండర్ ప్రకటన నెం.Engg.26/GHMC/PTC-C-22/2022-23, తేది: 13.10.2022
నిట్ సం. పైన పేర్కొన్నది. పని పేరు: ధాత్ పూజకు వివిధ ప్రదేశాలలో ప్రాథమిక కనీస వసతుల ఏర్పాటు 1 సం. అంచనా మొత్తం/ECV రూ.3.98 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.10.2022 ఉ.10.30 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 18.10.2022 మ.3.00 గం. E.E. పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22, ఫోన్ నం.8978026758. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పటాన్‌చెరు సర్కిల్-22, Slp జోన్, GHMC
DIPR.No.7796-PP/CL/Advt/1/2022-23, తేది: 14.10.2022



PUBLIC NOTICE

General Public are hereby informed that my client M/s Nirvana Holdings Private Limited having its registered office at 6-3-541/C Irrum Manzil Colony, Punjagutta, Hyderabad that last week my client's representative/ employee Mr. Y. Bala Krishna was travelling by an auto from Panjagutta to Abids and was carrying original link document-Sale Deed bearing Doc. No.2263/2017 dated 08-12-2016, Book- I, registered at SRO, Serilingampally, R.R. Dist. and Original Link Document - Development Agreement Cum Irrevocable General Power of Attorney bearing Doc. No. 6270/2017 dated 08-12-2016, Book- I, registered at SRO, Serilingampally, R.R. Dist., belongs to my client and bored an auto and he forgot to collect document folder while leaving auto which was containing the above said documents which were in the missing folder and are not traceable. If any person/s finds above detailed document then kindly return the same to the undersigned forthwith.

Gutha. Mallikharjuna Rao,
Advocate
Flat No.509, Block 3A,
Divya Sakthi Apartments
Ameerpet, Hyderabad-16,
Ph No.9948090190.





## రూ. 90 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి



రూ. 90లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని డివిజన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్‌లో రూ. 90లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోసం నిరతంరం పాటు పడతానన్నారు. మల్కాజిగిరి డివిజన్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీసి రాజు,డి.మహేష్, ఏఈ సత్యలక్ష్మి, టిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశరామ్ రెడ్డి, జిఎన్‌వి సతీష్ కుమార్, టిఆర్ఎస్ మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, నాయకులు మోహన్ రెడ్డి, వినయ్, సూరి, గంగాధరి క్రిష్ణ, గణేష్, గోపాల్ సింగ్, బాలక్రిష్ణ, మబ్బు, కోటేశ్వర్ రావు, శ్రీకాంత్, సంజయ్, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మేళాను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తులసీదాస్ తదితరులు

**వనస్థలిపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త :** వనస్థలిపురం, ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి డీర్ పార్కులో ఈ నెల 16న జరిగే 20వ పద్మశాలి దసరా మేళాను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం ఎల్‌బినగర్ సర్కిల్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, దసరా మేళా కమిటీ ఛైర్మన్ బురుగు తులసీదాస్ పిలుపునిచ్చారు. మేళా మహిళా విభాగం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఉమా శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా మేళాను వైభంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. అనంతరం ఉమా శ్రీనివాస్ మాట్లాడుతూ మేళాలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు నిర్వహిస్తామని పద్మశాలి కులబాంధవులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో లక్ష్మినారాయణనేత, రామునేత, బొమ్మ రఘురాంనేత, చంద్రకళ పద్మ, భారతమ్మ, పల్లవి, సుజాత, జయమ్మ, పూర్ణిమ, వజ్రమ్మ పాల్గొన్నారు.

## నేడు చంచల్‌గూడ కళాశాలలో బహిరంగ సభ



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంబిటి అధికార ప్రతినిధి అమ్జదుల్లాఖాన్

**మలక్‌పేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :** మిలాద్‌ఉన్‌నబి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రాత్రి చంచల్‌గూడ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంబిటి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంబిటి అధికార ప్రతినిధి అమ్జదుల్లాఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంచల్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ కార్యక్రమానికి ఆల్ ఇండియా తహరీక్ డైరెక్టర్ సయ్యద్ సైపుద్దీన్, ప్రముఖ స్కాలర్ డాక్టర్ హాఫీజ్‌ఉర్ రెహమాన్ తదితరులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఎంబిటి అధ్యక్షుడు మాజిద్ ఉల్లాఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో డిసి తనిఖీలు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని పలు కిరాణా దుకాణాలలో సర్కిల్ ఉపకమిషనర్ హరికృష్ణయ్య శుక్రవారం తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ప్లాస్టిక్ కవర్ల వాడకానికి సంబంధించి తనిఖీలు చేపట్టారు. 100 మైక్రాన్లలోపు ఉన్న ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని హరికృష్ణయ్య తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** జేఎన్ఎన్‌యుఆర్ఎం కర్మాన్ ఘాట్‌లో నివసిస్తున్న అనధికార నివాసితులను ఖాళీ చేయించడాని వ్యతిరేకిస్తూ పలువురు నిర్వాసితులు శుక్రవారం సరూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. మూడు రోజుల క్రితం వంగ అనంతరెడ్డి హాల్లో డ్రా ద్వారా రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్లాట్లను కేటాయించారు. అయితే వారికి కేటాయించిన ప్లాట్‌లు బాగాలేవని కేటాయించిన వాటిని తిరిగి తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.

## వడ్డెర్ల సమస్యలను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్‌కు నాయకుల వినతి



మంత్రి కేటీఆర్‌తో వడ్డెర సంఘం నాయకులు..

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:** వడ్డెర సంక్షేమానికి ప్రభుత్వం చేయూత అందించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర, మేడ్చెల్ జిల్లా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌లో కేటీఆర్‌కు 9సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన కేటీఆర్ వడ్డెర్ల సమస్యలపై చర్చించి ప్రభుత్వం వారికి ప్రత్యేక పథకాలు తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఉప్పల్‌లో కేటాయించిన వడ్డెర్ల ఆత్మీయ భవనాన్ని రాష్ట్రంలోని అన్ని వడ్డెర్ల సంఘాలన్ని ఒక్కటై నిర్మించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెరయువజన సంఘం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు, మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి, జిల్లా వైస్‌చైర్మన్ గిరిశెట్టి, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు రమేష్, రాజేష్, రవి, నవీన్, మాణిక్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే బేతి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్, శివాలయం, దోభిఘాట్ వద్ద సుమారు రూ.69లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు దశలవారిగా పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్‌అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, సంకూరి కుమారస్వామి, నారాయణ దాసు, టిఆర్ఎస్ నేతలు గడ్డం రవికుమార్, వెంకటేశ్వరరెడ్డి, ముస్తాక్, కృష్ణారెడ్డి, తిప్పని సంపత్, బోసాని పవన్ తదితరులు పాల్గొన్నారు.

**హబ్సిగూడలో సిసి రోడ్డు పనులు...** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని హరిజన బస్తీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్‌పటేల్, సుమన్ రావు, గ్యార రవి, సుకన్య, టిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ, కంచి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలకు బయలు దేరిన సిపిఐ నాయకులు

**తుర్కయంజాల్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** సిపిఐ 24వ జాతీయ మహాసభలకు తుర్కయంజాల్ మున్సిపాలిటీనుండి బయలు దేరిన సిపిఐ కార్యకర్తలకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఒరుగంటి యాదయ్య పార్టీ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. బయలుదేరిన వారిలో జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్, మున్సిపాలిటీ కార్యదర్శి క్రాంతి కుమార్, భరత్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు ఈదులకంటి అనురాధ, వట్టి విజయ, సుందరమ్మ, పల్లపు శివ, ప్రవీణ్, నాయకులు పిల్లి కృష్ణ, దుబ్బ యాదయ్య, ఎలుక నర్సింహా తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి: అరుణ



చెత్త తరలింపును పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. వెంకటాద్రినగర్‌లో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో యాదగిరిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు చిత్రాలకు అంతర్జాతీయ ఖ్యాతి



రఘుపతి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** తెలుగు సినీ పరిశ్రమ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొంద డానికి రఘుపతి వెంకయ్య నాయుడు ఎంతో కృషి చేశారని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్‌లోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో చలన చిత్ర పితామహుడు రఘుపతివెంకయ్య 150వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు పరిశ్రమ ఉన్నతికి బీజం వేసిన మహానుభావుడన్నారు. 150 సంవత్సరాల సినీప్రస్థానంలో మూకీ నుంచి టాకీకి, ఆ తరువాత రంగులు, సినిమాస్కోప్, 70ఎం.ఎం చిత్రాలుగా ప్రజలను అలరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు పి.సి.ఆదిత్య, లక్ష్మణరేఖ, గోపాలకృష్ణ, వర్ధమాన సినీనటి స్వప్న, సుధాకర్, జి.రాధిక, ఊటుకూరి శ్రీనివాస్,ఎస్.పాండయ్య, నటరాజగుప్త, భిక్షపతి పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి : శ్రీవాణి



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సరూర్‌నగర్‌డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో శుక్రవారం పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, జలమండలి విభాగం అధికారులు, రాంకీ సబ్బ్యులతో కలిసి పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యల గురించి తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల అంజన్‌కుమార్, వెంకటేశ్వరకాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరెడ్డి, మురళి, కనకారావు, లింగరాజ్, రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న సచివాలయనగర్‌లో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**వనస్థలిపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త :** రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం ఆధ్వర్యంలో ఈ నెల 16న సచివాలయనగర్‌లోగల శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం ఉంటుందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరుల వివరాలతో ముద్రించిన పుస్తకం ఆవిష్కరించి వధూవరులకు అందజేయబడుతుందని తెలిపారు. గతంలో దరఖాస్తు చేయని వదధవరులు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా వేదిక వద్ద నమోదు చేయవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**హయత్‌నగర్, అక్టోబరు 14 ప్రభాతవార్త ః** అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తప్పవని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిషనర్ రామాంజులరెడ్డి హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామం సర్వేనెంబరు 452 పార్కు స్థలంతో పాటు కుంట్లూర్ గ్రామ సర్వేనెంబరు 83లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చేపడుతున్న నిర్మాణాలను శుక్రవారం మున్సిపాలిటీ అధికారులు పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులు తీసుకోకుండా చేపట్టే అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. నిర్మాణదారులు నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్న తరువాతే నిర్మాణాలను కొనసాగించాలని లేనిపక్షంలతో తదుపరి చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు. కార్యక్రమంలో టీపీఓ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్ వాడి సిబ్బందితో కార్పొరేటర్ భేటి



అంగన్ వాడి సిబ్బందితో మాట్లాడుతున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

**నాచారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అంగన్‌వాడి సూపర్ వైజర్ జయశీల, టీచర్లతో సమావేశమయ్యారు. పిల్లలకు నాణ్యమైన ఫుడ్ అందించడంలో రాజీ పడవద్దని కార్పోరేటర్ సూచించారు. అదేవిదంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న స్పెషల్ డ్రైవ్‌పై అందరికి తెలిసేలా చూడాలన్నారు. అంగన్‌వాడి ద్వార చిన్నారులకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.

## తెలంగాణలో టిడిపి సభ్యత్వ నమోదు : బక్కని



ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు నరసింహులు తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని టిడిపి తెలంగాణ అధ్యక్షుడు బక్కని నరసింహులు, మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు, అశోక్‌కుమార్‌గౌడ్‌లు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో టిడిపి సభ్యత్వం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డివిజన్‌ల వారిగా సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు హరికృష్ణ, సాయి నాగార్జున, రాంబాబు, హేమంత్‌గౌడ్, మల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించి ఎంచుకున్న రంగంలో రాణించాలి

**హయత్‌నగర్, అక్టోబరు 14 ప్రభాతవార్తః** విద్యార్థులు అనవసర విషయాలకు ప్రాధాన్యమిచ్చి ఒత్తిడికి గురవుతున్నారని మానసిక ఒత్తిడిని అధిగమించి ఎంచుకున్న రంగంలో రాణించాలని మానసిక నిపుణులు డివిఆర్ అయ్యల్వార్ సూచించారు. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు యోగా, ధ్యానం వంటి వాటిని అలవర్చుకుని మానసిక ఒత్తిడిని ధరి చేరకుండా చూసుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదువుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు ఇంతియాజుద్దిన్ ఫారూఖీ, డి.వి.రావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాకేష్‌భవాని, జుహెదాబేగం, సునీత, శంకర్ పాల్గొన్నారు.

## మానసిక రోగులకు అండగా నిలుస్తాం : సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీదేవి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** అచేతనంగా ఉన్న మానసిక వికలాంగులకు న్యాయస్థానం అండగా నిలుస్తుందని న్యాయ సేవ అధికార సంస్థ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.శ్రీదేవి పేర్కొన్నారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్‌లోని సంక్షేమ సంఘం భవనంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మానసిక వికలాంగులకు సంబంధించిన పలు అంశాల గురించి సదస్సులో వివరించారు. ఆపదలో ఉన్న మానసిక వికలాంగులకు న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక లీగలేట్ క్లినిక్ స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి శశిబాల, వేదవతి, కోమలి, అంజిరెడ్డి, శ్యామలాదేవి పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐనాల వినయ్‌పటేల్



వెంకట్‌ను సత్కరిస్తున్న వినయ్ పటేల్

**వనస్థలిపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐనాల వినయ్‌పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూర్ నియామకపు ఉత్తర్వులు వినయ్‌పటేల్‌కు అందజేశారు. బిఎన్‌రెడ్డినగర్‌కు చెందిన వినయ్ 19 సంవత్సరాల వయస్సులోనే రంగారెడ్డిజిల్లా ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థి సమస్యలపై తెలంగాణ ప్రభుత్వంపై ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం అనుభవించాడు. వినయ్ పోరాట పటిమను గుర్తించిన అధిష్టానం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ విద్యార్థిసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వెంకట్‌ను శాలువా కప్పి సన్మానించారు.

## మునుగోడులో మేయర్ పారిజాత ప్రచారం



మునుగోడులో ప్రచారం చేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల్వాయి స్రవంతిరెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన ఆమె అక్కడ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చిగిరింత నర్సింహారెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, టేకుల సుధాకర్‌రెడ్డి, అమృతానాయుడు, పెద్దబావి మౌనికరెడ్డి, తూళ్ళ సునీతగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా అందెల ప్రచారం

**సరూర్‌నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజవకర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ ప్రచారం చేశారు. శుక్రవారం పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి మునుగోడులో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డితో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అందెల ఆయన గెలుపును కోరుతూ తిలకం దిద్ది శాలువాతో సత్కరించారు.

## ఆధునిక పారిశుధ్య పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి : ఇబ్రాం శేఖర్



అవగాహన సమావేశంలో ప్రసంగిస్తున్న ఇబ్రాం శేఖర్

**సరూర్‌నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** ఆధునిక పారిశుధ్య పద్ధతులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ సూచించారు. శుక్రవారం కార్పొరేషన్‌లో తడి చెత్త, పొడి చెత్త రీసైక్లింగ్‌పై ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మెరుగైన పారిశుధ్య పద్ధతులను తెలుసుకోవాలని అన్నారు. ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. చెత్త రీసైక్లింగ్, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై అవగాహన అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్ బాబు, మారి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శివానీరెడ్డి, రామకృష్ణలతో పాటు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో పాల్గొన్న హరిగౌడ్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరిగౌడ్, సుభాష్ చందర్జీ

**సైదాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** మలక్‌పేటనియోజకవర్గం బిజెపి నాయకులు లింగాల హరిగౌడ్ మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో చౌటుప్పల్ మండలం టౌన్ ఇంఛార్జిగా ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి సతీమణి వెంట లింగాల హరిగౌడ్‌తో పాటు నగర మాజీ డిప్యూటీమేయర్ సుభాష్‌చందర్జీ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిగౌడ్ మాట్లాడుతూ ఉప ఎన్నికలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు.

## కురుమ న్యాయవాదులకు ఘన సత్కారం

**ఉప్పల్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంచే నూతనంగా నియమితులైన కురుమ న్యాయవాదులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఉప్పల్ బీరప్పస్వామి దేవాలయంలో ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గొరిగె రమేష్, రేవు కృష్ణయ్య, చౌదరిపల్లి పర్వతాలు, గొరిగె ఐలయ్య, కొండల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా ఎన్నికైన ఎస్.విజయ్‌ప్రశాంత్, గొరిగె మల్లేష్, జక్కుల వంశీకృష్ణ, ఐలు కొమరయ్యలను గొంగడి, రుమాలతో సత్కరించారు. తెలంగాణ కళామండలి పాట రాజ శ్రీ మహేష్‌కురుమ పాటలు పాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కురుమలు ఆర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నేతలు గొరిగె పెద్ద మల్లేష్, కొండ్రు హనుమంతు, గొరిగె ఐలేష్, ఎర్ర శ్రీనివాస్, జంగిడి కమలాకర్, గొరిగె నరసింహా, కొల్లు బాలరాజు, రెవల్లి రాజు, కర్రె శ్రీనివాస్, బట్కిరి బీరప్ప, బండ మల్లేష్, మోటే ఐలయ్య, కమటాల మల్లేష్, బండారి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బస్తి సంపర్క్ అభియాన్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు

**తుర్కయంజాల్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్సిమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కూడలిలో బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించి, జిల్లా కమిటీని నియమించారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సిమోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ బస్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం కేంద్రంలో గత 8 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి ఏ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఎస్సిలకు ఇచ్చిన హామీలను ఏవిధంగా విస్మరించిందనే అంశాలపై గురించి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరి మనోహర్, సదానందం, చిత్రం నరేష్, ముదిగొండ నర్సింహ, ఖానపురం లక్ష్మణ్, మరియన్న తదితరులు పాల్గొన్నారు.